తండాల్లో ఎక్సైజ్ దాడులు

సిరికొండ, జూలై 18: మండలంలోని వర్జిన్ తండా, చిన్ననాయక్ తండా, కుంటిప్ప తండా, గోపి తండాలో గురువారం దాడులు నిర్వహించి, 11 లీటర్ల గుడుంబా, ఇప్ప పువ్వును స్వాధీనం చేసుకున్నట్లు భీమ్‌గల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వేణుమాధవ్ తెలిపారు. ఐదు కేసులు నమోదు చేసి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. గుడుంబా తయారుచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ విలాస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

'రాయల' మృతి తీరని లోటు

ఖలీల్‌వాడి, జూలై 18 : సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జాతీయ నాయకుడు రాయల చంద్రశేఖర్ మృతి పార్టీకి, పీడిత వర్గాలకు తీరని లోటని డివిజన్ కార్యదర్శి వెంకన్న అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్ భవన్‌లో చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ..రాయల చంద్రశేఖర్ రైలు ప్రమాదంలో మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. కార్యక్రమంలో సాయగౌడ్, సుధాకర్, కిషన్,మురళి, రవీందర్, సంధ్యరాణి, గణేశ్, సాయిబాబా, విఠల్, సాయారెడ్డి, కిరణ్, గంగాధర్, సుధారాణి, అమూల్య పాల్గొన్నారు.

గౌరారంలో వన మహోత్సవం

మొక్కలు నాటిన ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, గౌడ సంఘ సభ్యులు

ఇందల్వాయి, జూలై 18 : వన మహోత్సవంలో భాగంగా మండలంలోని గౌరారం గ్రామంలో భీమ్‌గల్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఈత మొక్కలను నాటారు. గ్రామంలోని గౌడ సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన ఖాళీ స్థలాల్లో ఈత, తాటి మొక్కలను నాటినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వేణు మాధవ్‌రావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుశీల, సిబ్బంది మహేశ్, సంజీవ్, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం చేతుల మీదుగా నియామకపత్రం

ఖలీల్‌వాడి, జూలై 18: ఇటీవల విడుదలైన తెలంగాణ రెసిడెన్సియల్ స్కూల్ సొసైటీ ఫిజికల్ డైరెక్టర్ పరీక్షా ఫలితాల్లో జిల్లాలోని ఫత్తేపూర్‌కు చెందిన సీనియర్ ఖోఖో క్రీడాకారుడు చౌహాన్ శ్రీనివాస్ ఎంపిక య్యాడు. ఈ మేరకు ఆయన సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. శ్రీనివాస్‌కు జిల్లా కేంద్రంలోని రాష్ట్ర మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్‌లో పోస్టింగ్ ఇవ్వగా.. ఆయనను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టి.విద్యాసాగర్‌రెడ్డి, జిల్లా కబడ్డీ సంఘం ఉపాధ్యక్షుడు శ్రావణ్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం కోశాధికారి ఎం.రాజేందర్, వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ ఖోఖో క్రీడాకారులు అభినందించారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Ramagiri Krishna murthy** S/o Bhumeshwar, Age 45 Yrs, Occ: Business, H.No.1-2-31/1, Shastri Nagar, Take Masjid, Armoor Proper and Mandal, Nizamabad (Dist) (Borrower / Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against sche dule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **(7) days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed fur ther for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

The B.T.Roofed House bearing Municipal Door Nos.2-1-80 & 2-1-81, admeasuring **total site area 1109.52 Sq.fts or 123.28 Sq.Yds or 108.09 Sq.Mtrs and B.T. Roored Built up area 741.14 Sq.fts** situated at Chota Bazar, Armoor Proper and mandal, Munici pality Armoor, Mandal parishad: Armoor, District and Zilla parishad Nizamabad, Regn.District Nizamabad and Regis tration Sub Dist Armoor (Assessment No. 1126001987) **Bounded as below North :** 25'-0" wide Chota Bazar Road **South:** House of Barad Govardhan **East:** Common 9'-6" Lane and then House of Madhu **West:** Govt School (Ram mandir School) & House of Dhondi Buddu Gangaram

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Bheemgal Branch, Dist. Nizamabad agreed to accord Loan to **Manchiryala Shyamala** W/o Manchiryala Venu, Occ:House wife, R/o H.No.4-8/1, Chengal (V) Bheemgal (M), Nizamabad (Dist) (Borrower / Property Holder) on mortgage of the schedule referred plot property. The above pros pective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE PROPERTY

That the M.T Roofed House with Open place bearing G.P H.No.4-8 (Assessment No.396), admeasuring total site area 1826.86 Sq.fts or 202.98 Sq.Yds or say 169.71 Sq.Mts, out of which M.T.Roofed plinth area 989.00 Sq.fts situated at Chengal Village of Bheemgal Mandal, Nizamabad Dist, within the limits of Gram Panchayat Chengal, under the registration Sub Dist Bheemgal, Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Gift (Settlement) Deed Doct No.2086/2024 Dtd. 24.04.2024 SRO, Bheemgal) **Bounded as below North:** G.P.CC Road, **South**: House and Open place of Manchiryala Pradeep, **East:**House of Katkam Ganga Reddy **West**:G.P.CC Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhash Nagar, Nizamabad Cell:9848094409

ఘనంగా తీజ్

ధర్పల్లి, జూలై 18 : మండలంలోని ఇందిరానగర్ తండా, గుడి తండా, మోబీన్‌సాబ్ తండా, మద్దుల్ తండా, సీతాయి పేట్ తండా తదితర తండాల్లో గిరిజనులు తీజ్ పండుగను గురువారం ఘనంగా జరుపుకొన్నారు. పెండ్లికాని గిరిజన యువతులు 9 రోజుల పాటు నియమ నిష్ఠలతో మేదరి బుట్టల్లో మొలకెత్తిన గోధుమను నెత్తిన పెట్టుకుని వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజలు, నృత్యాలు చేస్తూ చెరువులో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులకు గోధుమ గడ్డిని పంచుకుంటూ ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ధర్పల్లి గుడి తండాలో తీజ్ వేడుకల్లో పాల్గొన్న యువతులు

వీధి కుక్కల బెడదను అరికట్టండి

నగరపాలక సంస్థ అధికారులకు సీపీఎం నాయకుల వినతి

కంఠేశ్వర్, జూలై 18: నగరంలోని సమస్యలను పరిష్కరించాలని, వీధి కుక్కల బెడదను అరికట్టాలని సీపీఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత మాట్లాడుతూ.. నగరంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతున్నదని, చిన్న పిల్లలు, పెద్దలు, వాహనదారులపై దాడులకు పాల్పడుతున్నాయని తెలిపారు. ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పశువులు రోడ్లపైకి రావడంతో పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్లపై ప్లాస్టిక్ వస్తువులు తిని మృతిచెందుతున్నాయని, వాటిని గోశాలకు తరలించాలని కోరారు. వర్షాల కారణంగా రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించాలన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు కటారి రాములు, నలవాల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల రిటైర్మెంట్ వయస్సు 65కు పెంచాలి

టూటా అధ్యక్షుడు డాక్టర్ పున్నయ్య

డిచ్‌పల్లి, జూలై 18 : ఉన్నత విద్యారంగంలో పని చేస్తున్న వర్సిటీ అధ్యాపకులకు యూజీసీ నిబంధనల ప్రకారం ఉద్యోగ విరమణ వయస్సును 60 నుంచి 65 ఏండ్లకు పెంచాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టూటా) అధ్యక్షుడు డాక్టర్ పున్నయ్య కోరారు. టీయూలో గురువారం నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్సిటీల్లోని అధ్యాపక, అధ్యాపకేతర ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.టూటా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్‌బాబు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, వర్సిటీల్లో పనిచేసే ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు. సమావేశంలో టూటా ఉపాధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణరెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, కార్యదర్శులు డాక్టర్ బాలకిషన్, డాక్టర్ నీలిమా, కోశాధికారి డాక్టర్ నాగరాజు, ఈసీ మెంబర్లు డాక్టర్ ప్రసన్నరాణి, డాక్టర్ జమీ తదితరులు పాల్గొన్నారు.

'రుణమాఫీ'పై సంబురాలు



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జూలై18: రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గురువారం ప్రారంభించగా జిల్లాలోని పలు రైతుల వేదికల నుంచి రైతులు పాల్గొన్నారు. పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతురుణమాఫీ సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మోర్తాడ్, బాల్కొండ, భీమ్‌గల్, ఏర్గట్ల, ముప్కాల్, రెంజల్, ఆర్మూర్, ఆలూర్, వేల్పూర్, రెంజల్, మాక్లూర్, ఏర్గట్ల, ఎడపల్లి, చందూర్, మోస్రా, ధర్పల్లి, రుద్రూర్, కోటగిరి, డిచ్‌పల్లి, రూరల్, మోపాల్, పోతంగల్ తదితర మండల కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, రైతులు హాజరయ్యారు.నిజామాబాద్ రూరల్ మండలంలోని గుండారం గ్రామ మొట్టాడిరెడ్డి కల్యాణ మండపంలో రైతులు, కాంగ్రెస్ నాయకులు కలిసి నిర్వహించిన రుణమాఫీ సంబురాల్లో ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రుద్రూర్‌లో నిర్వహించిన సంబురాల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆటో డ్రైవర్

బ్యాగు అందజేస్తున్న ఆటో డ్రైవర్

వినాయక్‌నగర్, జూలై 18: నగరంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఆటో డ్రైవర్ తన ఆటోలో ప్రయాణికురాలు మరిచిపోయిన కవర్‌ను తిరిగి ఇచ్చి తన నిజాయితీని చాటుకున్నాడు. అర్సపల్లికి చెందిన లక్ష్మి గురువారం గంజ్ నుంచి ఇంటికి వెళ్లడానికి ఓ ఆటోను ఆశ్రయించింది. అర్సపల్లిలోని తన ఇంటి వద్ద దిగింది. తన చేతిలోని కవర్ బ్యాగ్ ఆటోరిక్షాలోనే మరిచిపోయినట్లు గ్రహించిన వెంటనే పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి ఇంటికి వచ్చింది. తన ఆటోలో ప్రయాణికురాలు కవర్‌ను మరిచిపోయినట్లు గుర్తించిన ఆటో డ్రైవర్ సలీం ఖాన్ వెంటనే లక్ష్మి ఇంటి వద్దకు వెళ్లి అప్పగించాడు. కవర్‌లో 16 తులాల వరకు వెండి వస్తువుల తో పాటు ఐడీ కార్డులు ఉన్నాయని, కవర్‌ను అందజేసిన ఆటో డ్రైవర్‌కు ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలిపింది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కోటగిరి, జూలై 18: వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ అన్నారు. వ్యాధులు దరిచేరుకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్సియల్ కళాశాల, శ్రీవేద హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దోమలతో వచ్చే వ్యాధులపై ఆయన అవగాహన కల్పించారు. నీటి నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మమ్మద్ మొబీన్, శ్రీవేద ప్రిన్సిపాల్ టి. రవికుమార్, సూపర్‌వైజర్ జ్యోతి, ఏఎన్ఎం ప్రమీల, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

బోధన్‌లో చెక్కులు పంపిణీ చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బోధన్/ బోధన్ రూరల్/ఎడపల్లి, జూలై 18: బోధన్ నియోజకవర్గంలో 500 మందికి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసినట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. గురువారం బోధన్ పట్టణంలోని ఓ పంఫన్ హాల్, సాలూరా మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అనంతరం బోధన్ మండలంలోని విద్యాశాఖ అధికారులు, హెచ్ ఎంతో సమీక్ష నిర్వహించారు. బోధన్ మార్కెట్ కమిటీలో నిర్వహించిన కార్యక్రమంలో 31 కల్యాణలక్ష్మి చెక్కులు, 94 షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందించారు.

ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 25మందికి షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో సమస్యలపై ఆరాతీశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వివిధ శాఖల అధికారులు, నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగాఉండాలి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై అనిల్‌రెడ్డి

మోర్తాడ్/బాల్కొండ/పోతంగల్ / ఖలీల్‌వాడి (మోపాల్), జులై18: మత్తుపదార్థాలు జీవితాలను చిత్తు చేస్తాయని మోర్తాడ్ ఎస్సై అనిల్‌రెడ్డి అన్నారు. మోర్తాడ్‌లోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి, మత్తుపదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు ఎస్సై యాసిర్ అర్ఫాత్ అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ అర్గుల చిన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు. పోతంగల్ మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై ఎస్సై సందీప్ అవగాహన కల్పించారు. హెచ్ఎం సాయిలు, ఏఎస్సై శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. మోపాల్ మండలంలోని కూలాస్‌పూర్ గ్రామంలో ఎస్సై గంగాధర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయురాలు వనిత, ఏఎస్సై రమేశ్ పాల్గొన్నారు.

'రైతులు బాధ పడితే ప్రభుత్వానికి మంచిది కాదు'

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్‌టౌన్, జూలై18: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతుల ఆవేదన, దుఃఖం సర్కారుకు, సీఎం రేవంత్‌రెడ్డికి మంచిదికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య భవన్‌లో గురువారం పార్టీ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, బీఆర్ఎస్ రైతు నాయకుడు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇట్టెడి లింగారెడ్డి, మాక్లూర్ మాజీ ఎంపీపీ సుక్క సుధాకర్ విలేకరులతో మాట్లాడారు. మొదటి విడుత రూ.లక్షలోపు పంట రుణం మాఫీ తెల్లరేషన్ కార్డు ఉన్న వారికే అయిందని అన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు అమలు కావడంలేదన్నారు. ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు పోల సుధాకర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

సభ్యత్వం అందజేస్తున్న పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కమలాకర్

ఏర్గట్ల, జూలై 18: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ టీఎస్ సభ్యనమోదు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ సభ్యత్వ రసీదులను ఉపాధ్యాయులకు అందజేశారు. జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మండల ప్రధానకార్యదర్శి కృష్ణ ప్రసాద్, మండల మాజీ అధ్యక్షుడు శేర్ల శ్రీనివాస్, అర్మూర్ డివిజన్ ఇన్‌చార్జి లక్ష్మణ్ పటేల్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఆర్మూర్‌టౌన్, జూలై18: పట్టణంలో మీ సేవా కేంద్రాల లబ్ధిదారుల ఎంపికలో దివ్యాంగులకు మొదటిప్రాధాన్యత కల్పించాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాతా సూర్యవంశి గురువారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామాల్లో 40 రకాల సేవలు అందించేందుకు గ్రామ సంఘాల ద్వారా మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ మీ సేవా కేంద్రాలను ఏర్పాటుకు స్త్రీనిధి నుంచి రూ.2.5 లక్షల రుణాన్ని ప్రభుత్వమే అందించనుందని తెలిపారు.

డిప్లామాకు ఉజ్వల భవిష్యత్తు

మాక్లూర్, జూలై 18: డిప్లామా చదివిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని టీజీఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి అన్నారు. మండలంలోని విజయ్ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం పాలిటెక్నిక్ విభాగంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు కళాశాలలో ఓరియంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఆర్టీసీ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ తను చదివిన డిప్లామా చదువు, ఆ తర్వాత వచ్చిన ఉద్యోగ అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ నరేందర్‌రెడ్డి, డైరెక్టర్ రమాదేవి, ప్రిన్సిపాల్ గణేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325763-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

నగరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు

కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి ఆశ వర్కర్లు గురువారం వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శంకర్‌గౌడ్, ఆశవర్కర్లు పాల్గొన్నారు. ఆశ వర్కర్లు నగరంలో ర్యాలీగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఇంటి చేరుకొని బైటాయించారు. అర్బన్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశవర్కర్లు ముట్టడించారు.

–ఆర్మూర్‌టౌన్/ బోధన్ రూరల్/ వినాయక్‌నగర్

గుండెపోటుతో విద్యార్థిని మృతి

భీమ్‌గల్, జూలై 18: పట్టణ కేంద్రంలోని ఆదర్శనగర్‌లో నివాసముంటున్న 10వ తరగతి విద్యార్థిని రింషా గురువారం గుండెపోటుతో మృతి చెందింది. ఎప్పటిలాగే ఉదయం 8 గంటల సమయలకు పాఠశాలకు బయల్దేరుతున్న సమయంలో ఒక్కసారిగా తల తిరుగుతోందని చెప్పి కుప్పకూలింది. కుటుంబ సభ్యులు పట్టణంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు.

బోధన్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

శక్కర్‌నగర్, జూలై 18: ఆన్‌లైన్‌లో మట్కా నంబర్లు తీసుకుంటున్న వారిని నిజామాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. నిజామాబాద్ సీపీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ విష్ణుమూర్తి, సీఐ పురుషోత్తం ఆధ్వర్యంలో పోలీసులు బోధన్ పట్టణంలో మట్కా నంబర్లను ఆన్‌లైన్‌లో పంపేందుకు సేకరిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఆన్‌లైన్‌లో నంబర్లు తీసుకుంటున్న ఫోన్ల తోపాటు రూ.8,680 నగదును స్వాధీనం చేసుకున్నారు. వారిని బోధన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోకు అప్పగించారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించండి

ముప్కాల్, జూలై 18: మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతూ గురువారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు బోధన్‌లో వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల కొరత ఉందని, హెచ్ఎంతోపాటు ముగ్గురు ఉపాధ్యాయులను నయమించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రెండు అదనపు తరగతి గదులు మంజూరుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ తొగరి రామకృష్ణ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజ్‌కుమార్, ఎస్ఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

ధర్పల్లి, జూలై 18 : ధర్పల్లి వీడీసీ నూతనంగా ఎన్నికైన సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాలగుట్ట జగన్నాథ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం రేకుల షెడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా..ఖర్చు పూర్తి డబ్బులను తానే చెల్లిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. దీంతో వీడీసీ సభ్యులు ఆయనకు కృతజ్ఞలు తెలియజేశారు.

చంద్రశేఖర్‌కు నివాళి

నందిపేట్‌లో చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

శక్కర్‌నగర్/నందిపేట్, జూలై 18: ఈనెల 17న ఖమ్మంలో రైలు ప్రమాదంలో మృతి చెందిన రైతు కూలీ సంఘం నాయకుడు చంద్రశేఖర్‌కు బోధన్‌లో గురువారం సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బండారు మల్లేశ్, నాయకులు పడాల శంకర్, సుల్తాన్ సాయిలు తదితరులు పాల్గొన్నారు. సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర కమిటీ నాయకుడు రాయల చంద్రశేఖర్‌చిత్రపటానికి నందిపేట్‌లో పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

నందిపేట్, జూలై 18: మండల కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డులో వీరాహనుమాన్ మందిర నిర్మాణానికి నందిపేట్‌కు చెందిన మచ్చర్ల నడ్పి సాయన్న 50 వేల విరాళాన్ని గురువారం అందజేశారు. కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. మహరాజ్‌కు సాయన్న విరాళం డబ్బులు అందజేశారు.

సంక్షిప్తంగా..

● **'గృహజ్యోతి'లో తప్పులను సవరించుకోండి-** శక్కర్‌నగర్, జూలై 18: గృహజ్యోతి పథకంలో ఇబ్బందులుంటే బోధన్ మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని మేనేజర్ నరేందర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంతకు ముందే దరఖాస్తు చేసుకున్న వారు అద్దె ఇల్లు మారినా, గృహజ్యోతి పథకంలో లబ్ధి పొందకపోయినా, పేరు మార్పిడి చేసుకోవాలన్నా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోర